# నిష్కృతి

## అత్తిలి సూర్యనారాయణమూర్తి

శాస్త్రి ధనతృష్ణ అనే సుడిగుండంలో పరిభ్రమిస్తున్నాడు. కనపడిన గడ్డిపఱకే తేల్చునని సాచిన అతని మునివ్రేళ్ళే బాహ్యలోక మవలోకించకల్గినది.

కొనసాగి ఆశాంతములంటిన అతని వాంఛాలతలు దేశోద్ధారకకీర్తిజ్యోత్స్నలో తానమాడినవి.

చిఱుత కూకటినాటి ముత్తవతల్లి బోధలిప్పు డాతనికి అచారాంకములైనవి.

ఆతఁడో! సర్వజీవార్తిహరుడగు వెజ్జు. 'ధనము, విద్యగూర్ప దలపవలయు' నని నిత్యసహస్రగాయత్రి మనన మొనర్చును.

* * *

అతని శకట మప్పుడే పురబాహ్యప్రదేశమున కొకటి రెండు మైళ్లు దాటిపోవుచున్నది. ఆరాధారి కెడమకెలన చేతివేళ్ళ లెక్కకువచ్చు పూరిండ్లచుట్టుగల నారికేళవృక్షాగ్రములజుట్టి, సంజకెంజాయ అగ్నిప్రాకారమైంది.

గుండె లదరుచుండ రొజుకొనుచువచ్చిన అమలినాంబరధారి గొడబ ఆ అపరధన్వంతరి శకటాశ్వమునకు పెద్ద కంకరరాయి ఐరక్కున ఆపినది.

మఱుగుచున్న గుండెలోని కళపెళలే ప్రశ్నలకు సరియగు సమాధానములు. సంజ్ఞామాత్రమున శాస్త్రి వానితో వెనుక కడుగులిడినాడు.

కూచిమంచివారి అగ్రహార మునగల తన స్వార్జితమగు 'మోతీఘుర్'—అందుగల పేముకుర్చీలు— చలవతడికెలు మోబరల్లీపేటలోని సంపన్న గృహస్థుల్లూ, తాలూకా అధికార్ల భవనాల్లో ఆతనికిగల మంచిపేరే ఆత డెఱిగున్నది. మించి, అమలాపురం నల్లవంతెనదాటి ప్రక్కతోపులలోని దృశ్యాల కాతడలవడు నవకాశము లెన్నో ఆతఁడు జాఱవిడిచినాడు—

ఆ కూలి కుఱ్ఱని దీనదృక్కులు జేరిన వాతని నిప్పుడు. టార్చిలైటుకు సన్నిహితబంధువై జ్ఞానదీపమెన్నడూ ఆత డెఱుగని, ఆతని తలపుచొఱని విషయముల ఆతని ముందుపెట్టినది.

షుచని చర్మముచే నంటింపబడిన కంకాళమూర్తులు!!! లోకదైన్యమెల్ల గభీరరూపత ఆదరిద్రనారాయణుల కనీనికల దాక్కున్నది! ఈతరుప్పల ఆశిరోజాలెన్నడూ తైలసంపర్క మెఱుగవు. వెలగకాయ నొక్కినట్లు ప్రకృతి వారి వదనగహ్వరముల అంటగట్టి వేసినది.

శాస్త్రికళ్లు తిరిగిపోయినవి. ఆత డొకనిముస మేమీ మాట్లాడలేక పోయినాడు...

చప్పున తృణశయ్యలందు కొంగిలింతల నున్నవారివద్ద వాలినాడు. వారి గుండెలపై చెవినాన్చి పదినిముసము లట్టే వుండిపోయినాడు.-

శాస్త్రి మొగమున ఆశ నిరాశలొకదానివెంట నొకటి విద్యుద్వేగంలో గంతులిడ జొచ్చినవి.—

ఒక్క వురుకున తానెక్కివచ్చిన బండి కడకేగి అందుగల తోలుసంచి నెత్తికొని మరల నాగుడిసె జేరినాడు. ఓ సీసా మూతతీసి వారి నాసికారంధ్రములకడ నొక త్రుటి నిల్పి, మరేదో మందు వారివదనముల బలవంతమున తెఱచి పోసినాడు.

జేబునుండి యొక రూకతీసి, తా నక్కడకు వచ్చుటకు కారకుడగు నా యంత్యజున కిడి, నారింజ పండ్లు కొన్ని దేబనిచినాడు!—

* * *

ఆరాత్రి కాపల్లెలోని యాపూరిల్లే ఆతనికి స్వర్గధామమైనది. ఆతని కృషికి దైవ మనుకూలించినది. ఎన్నడెఱుగని మహదానందమాతని, యింకింత వానిగ నొనర్చినది. ఆత డిప్పుడు ఫక్తు హరిజనసేవకుడై దీనబాంధవుడైనాడు. హరిజనపల్లెలే ఆతని కిప్పుడు విహారభూములు—ధన మాతని మురిపించుట మానినది—సేవ నిత్యజీవనమైనది.

అన్నట్టు : 'మోతీఘుర్' 'హరిజనమందిర'మై, తీర్థమువలె ప్రజలతో కలకల లాడుతూన్నది నేటికీ.